తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్

శుక్రవారం | 02 జనవరి 2026 | పేజీలు : 04



Follow :

## సీఎం రేవంత్‌కు విషెస్ వెల్లువ



**ఉప్పల్, రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి దంపతులు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివ ృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నగర అభివృద్ధి, కార్మిక సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రితో స్వల్పంగా చర్చించినట్లు వారు తెలిపారు.



**సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్**

**సీఎంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ జోనల్ జీహెచ్ఎంసీ కమిషనర్ చంద్రకళ**



## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

### బాధితులకు రూ,9 లక్షల ఎల్‌ఓసి చెక్కులను అందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, జనవరి 01 (జనంసాక్షి):** పేద ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి పెరుమండ్ల మల్లేష్,సుజాత,దంపతులు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స చేయించడం కోసం కావలసిన డబ్బులు లేకపోవడంతో స్థానిక నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద ృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని వారి మెరుగైన చికిత్స నిమిత్తం మల్లేష్ కు రూ,4 లక్షలు,సుజాత కు రూ,5 లక్షలు విలువచేసే ఎల్‌ఓసి చెక్కులను గురువారం కసిరెడ్డి వెంకట్ రెడ్డి బాధితుల బంధువులకు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న ఎల్‌ఓసి నిధులను,సీఎం సహాయ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,నాయకులు సురేందర్ రెడ్డి,తలకొండపల్లి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ జంగయ్య, పెరుమండ్ల బాలయ్య, నరసింహ్మా, పవన్,శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## సైబరాబాద్ పరిధిలో వేడుకలు ప్రశాంతం



ఇన్సిడెంట్ ఫ్రీ.. యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్

మెయిన్‌లో..

## ఎంతోమంది జీవితాల్లో చిరునవ్వు నింపిన ప్రాణదాత

### రక్తదాత డాక్టర్ సంపత్ కుమార్‌కు ప్రశంసలు





**తాండూరు జనవరి 1(జనంసాక్షి)** రక్తదానం మహాదానం అనే పదానికి నిర్వచనం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్. తన రక్తదానంతో ఎంతో మంది జీవితాల్లో చిరునవ్వు నింపిన ప్రాణదాతగా డాక్టర్ సంపత్ కుమార్ కు ప్రశంసలు జల్లులు వెల్లువేత్యాయి. గతనెల డిసెంబర్31 బుధవారం రాత్రి11గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లో ని స్టార్ ఆసుపత్రిలో ఖమ్మం వాస్తవ్యులు సిరిపురపు వెంకటేశ్వరరావు కి ఓపెన్ హార్ట్ సర్జరీకి క్రిటికల్ పొజిషన్లో 'ఓ' నెగెటివ్ రక్తం అవసరమని పేషంట్ యొక్క సిస్టర్ ప్రవళిక సోషల్ మధ్యమాల ద్వారా డాక్టర్ సంపత్ కుమార్ ఫోన్ నెంబర్ తెలుసుకొని హైదరాబాద్ వాస్తవ్యులు బుయ్యని పెద్ద భరత్ రెడ్డి ద్వార తెలపడంతో వెంటనే స్పందించిన డాక్టర్ సంపత్ కుమార్ అర్ధరాత్రి అని కూడా చూడకుండా బయలుదేరి 164వ మారు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఎంతో అభిమానించి మీకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. వెంకటేశ్వరరావు కుమారుడు సాయి యు.ఎస్.ఎ లో ఉండడంతో డాక్టర్ సంపత్ కుమార్ కు ఫోన్ చేసి సార్ మీరు చేసిన సహాయాన్ని నేను ఎల్లప్పుడూ మర్చిపోను నేను ఇండియా వచ్చిన వెంటనే తాండూర్ వచ్చి మీ ఇంటికి వచ్చి కలుస్తానని చెప్పడం జరిగింది. మీలాంటి వ్యక్తులకు ఆ దేవుడు నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యంతో పాటు రాజకీయ యోగంతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాల ఆశీర్వదించాలని కోరుకుంటున్నామని సాయి కుటుంబ సభ్యులు తెలిపారు. అదేవిధంగా స్టార్ ఆసుపత్రి వైద్యులు కూడా డాక్టర్ సంపత్ కుమార్ ను అభిమానించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి జనవరి 01(జనంసాక్షి):** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్‌లో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గుమ్మడి రాజేశ్వర్ రావుకు ఉత్తమ సేవా పతకం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్ డిపార్ట్ మెంట్‌లోని పలు శాఖల్లో కీలకంగా పని చేసిన రాజేశ్వర్ రావుకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఉత్తమ సేవా పతకం అవార్డు ప్రకటించింది. సీఎంల సెక్యూరిటీ విభాగాల్లో చాలా ఏండ్లుగా పని చేస్తున్నారు రాజేశ్వర్ రావు. మాజీ సీఎం చెన్నారెడ్డి నుంచి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ వ్యవహారాల్లో కీలకంగా ఉన్నారు. గతంలో రాజేశ్వర్ రావు పని తీరుకు ప్రభుత్వంసేవా పతకం ఇచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు రాజేశ్వరావు. ఇప్పుడు ఉత్తమ సేవా పతకం రావడం పట్ల పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ టీచర్ మృతి





**మర్పల్లి జనవరి 01 (జనంసాక్షి)** మండలంలోని వీర్లపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ అనసూయమ్మ (64) బుధవారం మ ృతి చెందారు. బుధవారం ఉదయం మర్పల్లి క్లస్టర్ బూచన్ పల్లి గ్రామంలో జరిగిన అంగన్వాడి సమావేశం ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో అనసూయమ్మ సిరిపురంలో ఆటో దిగి బైక్ పై వీర్లపల్లికి చేరుకోగానే గుండెపోటుతో మ ృతి చెందినట్లు తెలిసింది. మండలంలోని అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు రిజ్వానా బేగం, వైష?వి లు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి ఖర్చుల కోసం 5200/- ఆర్థిక సాయం అంగన్వాడి టీచర్ భర్తకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేళ ఎమ్మెల్యేకు

## రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,జనవరి1(జనంసాక్షి):** నూతన సంవత్సరం సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్ధులు శ్రీరాములు, డైరెక్టర్లు ఏర్పుల కుమార్, బండారి శంకర్‌తో పాటు నాయకులు శ్రవణ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సై

## 26వ వార్డు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలి

## బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు రజాక నర్సింహులు



**తాండూరు జనవరి 1(జనంసాక్షి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తప్పకుండా పోటీకి సై అంటున్నారు బిఆర్ఎస్ పార్టీ యువ నాయ కుడు రజాక నర్సింహులు .వార్డు ప్రజల సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల ఆధారా భిమానాలు సంపూర్ణంగా ఉన్నాయని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు సన్నిహితంగా ఉండి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించి వార్డు అభివృద్ధికి తమ వంతు సహాయ సాకర్లు అందజేస్తామని అన్నారు. తమ వార్డు ప్రజల యోగ క్షేమాలే తమ ముఖ్య లక్ష్యం అన్నారు. ప్రతిరోజు వార్డులో తిరిగి సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.ఇప్పటికే 26వార్డులో అనేక ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మద్దతు తో పోటీకి సిద్దంగా ఉన్నాని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసు కోస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# గవర్నర్‌ను కలిసిన నంది వనపర్తి సర్పంచ్

## విజయ్ కుమార్



**యాచారం, జనవరి 01(జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలందరూ ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలకు ఆచరణాలకు నాంది పలకాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్ లో నందివనపర్తి సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ గవర్నర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

# గవర్నర్‌ను కలసి నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన బజారు బిక్షపతి



**ఇబ్రహీంపట్నం, జనవరి 01 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలందరూ ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలకు ఆచరణాలకు నాంది పలకాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్ లో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బజారు బిక్షపతి కొట్టా ముల ఆంజనేయులు గవర్నర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బజార్ బిక్షపతి మాట్లాడుతూ నూతన సంవత్సర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



**నవాబుపేట్ జనవరి 1 (జనంసాక్షి):** నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందద నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలతో మరియాద పూర్వకంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య నివాసానికి వెళ్లి పూల బొక్కేతో శుభాకాంక్షలు తెలిపారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నటువంటి గత 141 సంవత్సరాలు జరుగుతున్న సందర్భంగా. తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లైతే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన రెండు సమస్యలను నెరవేర్చాలని ఆయన ఎమ్మెల్యేతో అన్నారు. మొట్టమొదటి విద్య. వైద్య సమాజంలో ఈ రెండు పథకాలను ప్రజలకు ఏర్పడుతున్నట్లయితే తెలంగాణ ప్రజలు ఎంతో మేలు పొందిన వారు అయితారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన హామీలు ఆరు. ఒకటి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యుత్ 200 యూనిట్లకు ఉచితం, రైతుబంధు రైతు బీమా పథకం, ఇచ్చిన హామీలు ఇవే కాకుండా ప్రజలకు కావాల్సిన అత్యవసరాల పథకాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందించాలని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్నటువంటి అభ్యర్థులు సర్పంచులలను ఎన్నుకున్నారు. గ్రామాలలో నూతనంగా సర్పంచ్లైన వారికి ప్రభుత్వంచే ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను ఏర్పడుతుంది అయితే గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పూర్తిగా సమకూస్తారని వారు అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి పేదవాడికి తెలంగాణ రాష్ట్రం అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చి 141వ సంవత్సరం జరుగుతున్న సందర్భంగా. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నటువంటి పథకాలను గత 30 సంవత్సరాల నుండి ఇచ్చిన ఆదేశాలి పని చేస్తున్నాయని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గత 30 సంవత్సరాల క్రితం ముందు ఉన్నటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కార్యక్రమాలు, మొట్టమొదటిగా నిర్వహించిన ఉపాధి హామీ పథకం, 108, ఇందిరమ్మ పథకాలు ఆవిష్కరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కి ఉందని ఎమ్మెల్యే అన్నారు, ఇప్పుడు నూతనంగా స్థానిక సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముందుకు నడిపించినటువంటి ప్రజలకు అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. మాదారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నవాబుపేట్ మండల పరిధిలోని ఉన్నటువంటి 32 గ్రామం పంచాయతీలలో ఉన్నటువంటి సమస్యలను పూర్తిగా మీరే బాధ్యతగా నిర్వహించి నవాపేట్ మండలాన్ని ఆదర్శంగా మండలంగా బాధ్యతగా తీసుకొని డ్రైనేజీ, మంచినీటి, వీధి దీపాలు, సిసి రోడ్లు, విద్య వైద్యని వీటిని పూర్తిగా సమస్య లేకుండా నిర్వహించాలని రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. 2026.సంవత్సర సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పూర్తిగా చేసి చేవెళ్ల కాంసెన్సీ దత్తత తీసుకొని సమస్యలు ఉన్న గ్రామాలను ఆదర్శంగా అయ్యే విధంగా పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో

# సర్వం సుబిక్షంగా ఉండాలి



**భక్తి శ్రద్ధలతో అయ్యప్పను కోలవాలీ**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్**

**తాండూరు జనవరి 1(జనంసాక్షి):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సర్వం సుబిక్షంగా ఉండాలనినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగా చిన్ముద్ర ఆశ్రమం వారి ఆధ్వర్యంలో తాండూర్ బసవన్న కట్ట దగ్గర ఏర్పాటు చేసేన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించి కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ నియమనిష్టలతో అయ్యప్పను కోలవాలన్నారు. అపుడే సత్ఫలితాలు లబిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వర్ నగేష్,తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ లింగదల్లి రవికుమార్, గురుస్వామి అలంకార్ శ్రీనివాస్,తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, పాత తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారా అశోక్, నర్సింలు,గురు స్వాములు నితిన్, రవికుమార్, పూజా కార్యక్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముంగి జైపాల్ రెడ్డి

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,జనవరి 1 (జనంసాక్షి):** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి సచివాలయంలో ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద ప్రజల గుండెల్లో పెంటయ్య చిరస్మరణీయులు

## ఆయన సేవను స్మరిస్తూ ఘన నివాళి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు జనవరి 1 (జనంసాక్షి):** పేద ప్రజల గుండెల్లో పెంటయ్య చిరస్మరణీయులని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.తాండూర్ పట్టణం పాత తాండూర్ లో లీడర్ పెంటయ్య సేవా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంటయ్య వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పెంటయ్య సేవలను సమరిస్తూ నివాళులు అర్పించారు. కౌన్సిలర్ గా పెంటయ్య ప్రజలకు అనేక సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్, అంజి అన్న,కార్యక్రమ నిర్వాహకులు పెంటయ్య కుమారులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుధాకర్, సుభాష్ అలాగే నర్సింలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం - ఇద్దరి మృతి



**రాజేంద్రనగర్,జనవరి1 (జనంసాక్షి):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.డిసెంబర్31న మధ్యా హ్నం అజీజ్ నగర్–కాలీమందిర్ రహదారిపై టిజిపిఎ సమీపంలో టిఎస్07 ఎష్ వి8914 మోటార్‌సైకిల్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో రోడ్డుపక్కన నిలిపి ఉన్న ఏపి39యుడబ్లుయు2654 నెం డిసిఎం వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో బీసీఏ విద్యార్థిని కావ్య (20) సంఘటన స్థలంలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన కౌశిక్ రెడ్డి (23) చికిత్స పొందుతూ జనవరి1 న మరణించాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మానవతకు నిలువెత్తు నిదర్శనం

- ఆ ఊరి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి
- దహన సంస్కారాలకు అడగకుండానే ఆర్థిక సాయం
- 221 కుటుంబాలకు11.5 లక్షల సహాయం
- నేటి నేటి రియల్ హీరో శ్రీకాంత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి1 (జనంసాక్షి):** సంపాదన కాస్త కూస్తో అందరి దగ్గర ఉంటుంది. కానీ నిస్సాయులకు సహాయం చేసే గుణం అందరికీ ఉండదు. ఆపదలో ఉన్నవారికి అప్పన్న హస్తము అందించే గ్రామ సర్పంచ్ ఉదంత మిది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో రావులపల్లి గ్రామ సర్పంచ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ప్రజాసేవకు నిబద్ధతతో.మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తున్నారు.గత ఏడాది జనవరి నుండి మండలంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో, మృతి చెందిన ప్రతి కుటుంబానికి అంత్యక్రియల కొరకు 5000 వేల రూపాయల చొప్పున సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తు రాజకీయాలలో కొత్త ప్రయాణాన్ని నెలకొల్పారు ఈ క్రమంలో ఇప్పటివరకు 221 కుటుంబా లకు పదకొండు లక్షల ఐదు వేల రూపాయలుసహాయం అందజేశారు .ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదుబాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం ఇచ్చే భరోసా,ప్రజల జీవితాల్లో అండగా నిలిచే నాయకత్వానికి ప్రతీక గా నిలిచారు. పార్టీ ప్రయోజనాలకే పరిమి తం కాకుండా ప్రజల కన్నీళ్ళకు స్పందించే నాయకత్వమే నిజమైన రాజకీయ నాయకత్వం అని నిరూపించు కున్నారు.రాజకీయాలను కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజల కష్టాలను పంచుకునే సేవగా భావించే నాయకుడిగా రావులపల్లి గ్రామ సర్పంచ్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఎదుగుతున్నారు. మర్పల్లి మండల ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచారు. బిఆర్ యస్ పార్టీపై విశ్వా సాన్ని పెంచారు. రాజకీయాలకు మానవీయ అర్థాన్ని తీసుకొచ్చారు. గ్రామ అభివృద్ధి తో పాటు సామాజిక బాధ్యతను సమానంగా నిర్వర్తిస్తున్న నాయకు డిగా ఆయనపై ప్రజలలో అభిమానం పెరుగుతుంది. ప్రజలతో మమేకమై, ప్రజల కోసం నిలిచే నాయకత్వమే నిజమైన నాయకత్వమని మరోసారి నిరూ పించిన శ్రీకాంత్ రెడ్డి మర్పల్లి మండల ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతు న్నారు. ఇదే కోవలో మరికొందరు రాజకీయ నాయకులు ఉండాలని ఆశిద్దాం.



## 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
## ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



**అబ్దుల్లాపూర్మేట్, జనవరి 1 (జనంసాక్షి):** స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్మేట్ మండలపరధిలోని కవాడిపల్లిలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమాలకు వేగుచుక్కగా నిలిచిన ఎస్ఎఫ్ఐ సంస్థ నిరంతరం విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోష లిజం అనే మూడు మహత్తర ఆశయాలతో 'చదువుతూ పోరాడు ? చదువుకై పోరాడు' అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలపై ఉద్యమిస్తోందని తెలిపారు. విద్య హక్కు, ఫీజుల భారం తగ్గింపు, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలనే లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అబ్దుల్లపూర్ మెట్ మండల అధ్యక్షుడు ఫారుక్ పాషా, నాయకులు శశి, సిద్ధూ, హరిష్, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**దోమ జనవరి 1 (జనంసాక్షి):** కొత్త సంవత్సర వేడుకలను ప్రజలంతా గురువారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే వాకిళ్లను శుభ్రం చేసుకొని కళ్లాపీతో చల్లి రంగు, రంగుల ముగ్గులను వేసి ఇంట్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవస్థానాలను దర్శించుకునేందుకు భక్తులు పయనమయ్యారు. మండలం లోని మైలారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయా గ్రామాల ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్తంభం దగ్గర నాణేలు నిలబెట్టి స్వామివారి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సంవత్సరాదిలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాక్షించారు.

## కాప్రా వీరశైవుల క్యాలెండర్ ఆవిష్కరణ



**కాప్రా, జనవరి 1 (జనంసాక్షి) :** కాప్రా వీరశైవుల నూతన సంవత్సరం – 2026 క్యాలెండర్ గురువారం కాప్రా విజయ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు కొప్పునూరి బసప్ప, రాష్ట్ర అధ్యక్షులు దినేష్ పాటిల్, రాష్ట్ర సంఘం క్రమశిక్షణ సంఘం చైర్‌పర్సన్ కర్లీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాచప్ప ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దరాష్ట్ర ప్రభుత్వం కోకాపేట్‌లో నిర్మిస్తున్న భవనానికి 'వీరశైవ లింగాయత్ లింగ బలిజ బసవ భవన్' అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా, మండల స్థాయిల్లో వీరశైవుల కోసం ప్రత్యేక సామాజిక భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాప్రా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహాత్మా బసవేశ్వర విగ్రహ నిర్మాణానికి రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాప్రా సమాజం గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం, అధ్యక్ష–కార్యదర్శులు ప్యాట్ జ్ఞానేశ్వర్, గంగా ఈశ్వరయ్య, దిశాయి బండే గౌడ, కాప్రా కాలనీల సమాఖ్య ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి, వీరశైవ సమాజం సభ్యులు కత్తి శివానంద్, సిద్దేశ్వర, రాజేశ్వర్, మస్కరి శివ, జగదీష్, సాయి, రామ్ శెట్టి, చంద్రశేఖర్, మటం శివ, యావపురం రవి, గంగా శివ తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ యువ నేతకు విశ్వనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు జనవరి 1(జనంసాక్షి):** జనహృదయ యువ నేతకు విశ్వనాథ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తాండూరు పట్టణం డాక్టర్ సంపత్ సార్ వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఎన్టీఆర్ కాలనీ హనుమాన్ ఆలయ సేవకుడు, బాలాజీ నర్సింగ్ హోమ్ సూపర్ వైజార్ వడ్డే విశ్వనాథ్ బర్త్ డే సందర్భంగా బాలాజీ నర్సింగ్ హోమ్ లో డాక్టర్ సంపత్ కుమార్ చేతుల మీదుగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వర్ నగేష్ మామ, యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , బాలాజీ నర్సింగ్ హోమ్ స్టాప్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కు బంట్వారం నేతల శుభాకాంక్షలు



**వికారాబాద్ జనవరి 1, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు, గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బంట్వారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, పురుషోత్తం రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు నరసింహరెడ్డి.

## మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మెతుకు ఆనంద్



**వికారాబాద్ జనవరి 1, (జనంసాక్షి):** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పట్టణ పార్టీ అధ్యక్షులు గోపాల్, సీనియర్ నాయకులు దేవదాస్ అనంత్ రెడ్డి, పాండు, ఆర్ మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, మంచన్పల్లి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు మూర్తుజ అలీ, సోషల్ మీడియా అధ్యక్షులు యు.మల్లేష్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం,జనవరి1 (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు.మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

## నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న యాచారం సర్పంచ్ మస్కు అనిత



**యాచారం,జనవరి 01(జనంసాక్షి):** యాచారం గ్రామము లో ఉన్న హార్మోన్ ఎమ్ బి చర్చ్ లో నూతన సంవత్సర వేడుకలు లో పాల్గొన్న యాచారం గ్రామ సర్పంచ్ మస్కు అనితశరణం ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషల తో ఉండాలని, అందరికి మంచి జరగాలి అని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ ఇజ్రాయెల్ ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**వికారాబాద్ జనవరి 1, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బంట్వారం మండల పరిధిలోని రొంపల్లి మాజీ సర్పంచులు రాధకృష్ణ గౌడ్, సంగమేశ్వర్, సీనియర్ నాయకులు కార్తీక్ పంతులు, తలారి వెంకటేశం, యువనాయకులు సంజీవ్ (సన్నీ) పాత్రికేయులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,జనవరి 1 (జనంసాక్షి):** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు పట్లొల్ల కార్తీక్ రెడ్డిని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ మణికొండ యువ నాయకుడు ఉసేన్ జన్మదినం తో సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ల ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారాం దూలిపాళ, ధన్రాజ్, నరేందర్ అందె లక్ష్మణ్ ,శ్రీకాంత్, రూపా,సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**దోమ జనవరి 01 (జనంసాక్షి):** కొత్త సంవత్సర వేడుకలను ప్రజలంతా గురువారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే వాకిళ్లను శుభ్రం చేసుకొని కళ్లాపీతో చల్లి రంగు, రంగుల ముగ్గులను వేసి ఇంట్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవస్థానాలను దర్శించుకునేందుకు భక్తులు పయనమయ్యారు. మండలంలోని మైలారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయా గ్రామాల ప్రజలు దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్తంభం దగ్గర నాణేలు నిలబెట్టి స్వామివారి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సంవత్సరాదిలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాక్షించారు.



**కాప్రా (జనంసాక్షి):** నూతన సంవత్సర సందర్భంగా పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు బుచ్చన్న శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, మొగిలి రాఘవరెడ్డి టిఆర్ఎస్ విద్యార్థి నాయకులు జయకృష్ణ సంపత్ శేఖర్‌లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పులిగుచులు అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కుల వర్గ నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త

- తెలంగాణలో కుల సంఘాలకు మూల పురుషుడు
- మారోజు వీరన్న కు ఘనంగా నివాళులర్పించిన
- బిసి బహుజన నేతలు



**హయత్ నగర్, జనవరి 01 (జనంసాక్షి):** కుల వర్గ నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త, సామాజిక తెలంగాణ స్వాప్నికుడు, లాల్ నీల్ ఐక్యతను ఆనాడే బోధించిన మారోజు వీరన్న 64వ జయంతిని ఎల్బీనగర్ లోని మహనీయుల కూడలి లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో వీరన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాధుల పుష్పగిరి మాట్లాడుతూ.. తాడిత, పీడిత జన బానిస సంకెళ్ల విముక్తికై చివరి శ్వాస వరకు పోరాడిన నాయకుడు మారోజు వీరన్న. కులవర్గ జమిలి పోరాట సిద్ధాంతంతో దళిత బహుజన ఐక్యతను సాధించేందుకు వీరన్న చేసిన కృషి చిరస్మరణీయమైనదని వారు అన్నారు. బహుజన రాజ్యాధికారాన్ని సాధించే దశలో దళిత, బహుజన, ఆదివాసీ, మహిళా వర్గాలను ఐక్యం చేసి వారిని బలీయమైన సామాజిక రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా, చివరికి రాజ్యాధికార శక్తిగా మార్చాలని కలలుగన్న వీరన్న రాజ్యం చేతిలో బలి అవ్వటం, అట్టడుగు వర్గాలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మ రఘురాం నేత మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, కరివిరాల కొత్తగూడెం గ్రామంలో జన్మించిన వీరన్న, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పోషక గ్రాడ్యుయే షన్ పూర్తిచేసి విద్యార్థి నాయకుడిగా, ప్రగతిశీల ఉద్యమాలను నిర్మించారని, పి.డి.ఎస్.యు అధ్యక్షుడిగా పనిచేసిన వీరన్న బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన ఆలోచన విధానాన్ని వారు కొనియాడారు. చామకూర రాజు మాట్లాడుతూ 1996లో తెలంగాణ మహాసభ స్థాపించి తెలంగాణలో వలస ఆధిపత్య, అగ్రకుల దోపిడీ పాలన పోవాలని, బహుజన రాజ్యం స్థాపించాలని పిలుపునిచ్చిన వీరన్న మలిదశ తెలంగాణ ఉద్యమానికి విత్తనాలు చల్లిన మహనీయుడని వారు అన్నారు. విశ్వకర్మ జాతిలో వీరన్న జన్మించినందుకు గర్విస్తున్నామని, వీరన్న స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధనకు, విశ్వకర్మలు ముందు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులు మునిగంటి త్రినాథ్ చారి, రిటైర్డ్ రీజినల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ప్రగతి నగర్ విశ్వకర్మ నాయకులు రమేష్ ఆచారి, పట్నాల వెంకటరాజు, వార్డ్ మెంబర్ శానకొండ మల్లికార్జున్, పాలోజు కార్తీక్, పవన్ కుమార్, కైరోజు లక్ష్మీనారాయణ, ఆర్ కె, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కృషి చేసుకుందాం

### మాజీ హోంమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



**మొయినాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కృషి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ హోం మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు గురువారము నూతన సందర్భంగా మొయినాబాద్ మండలంలోని బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ కార్యకర్తలు మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సబితా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ అభివృద్ధి కోసం అందరం కృషి చేసుకోవాలని అన్నారు గ్రామ స్థాయి నుంచి టిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసినప్పుడే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు 2026 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయవలసిన బాధ్యత మనందరిని తెలిపారు జరగనున్న స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే అధికంగా గెలుపొందినందుకు అందరం కృషి చేద్దామని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో స్పార్క్ హాస్పిటల్ 2026 క్యాలెండర్ విడుదల



**బోడుప్పల్ జనవరి 01 (జనంసాక్షి):** ఉప్పల్ డీపో సమీపంలోని స్పార్క్ హాస్పిటల్ యాజమాన్యం, నూతన సంవత్సర సందర్భంగా 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించింది. ఈ క్యాలెండర్‌లో హాస్పిటల్ సేవలు, ఆరోగ్య చిట్కాలు ఉన్నాయి.హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వై. మహేశ్ రెడ్డి మాట్లాడుతూ, “2026లో అందరూ ఆకాంక్షించినట్లు,అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకు ంటున్నాము” అని శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ఆర్. శ్రీను, డైరెక్టర్లు ఎమ్. రామ్ రెడ్డి, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ ఎమ్. రాఘునందన్ రెడ్డి, డాక్టర్ జె. రవి, డాక్టర్ ఎస్. ఊమా మహేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీటలు వారిన దేవనుర్ గ్రామంలో అభివృద్ధి బాటలు

### మృతుల కుటుంబాలకు అర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు కిరణ్ కుమార్



**తాండూరు జనవరి 1(జనంసాక్షి):** బీటలు వారిన దేవనూర్ గ్రామం లో అభివృద్ధికి బాటలు వేద్దామని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కిరణ్ కుమార్ అన్నా అంటే నేనున్నానని భరోసా కల్పిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చిరున వ్వుతో సమాధానం ఇస్తున్నారు. గ్రామంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న యువనేత కిరణ్ కుమార్. గ్రామంలో నెలకొన్న సమస్యలను యువతతో కలుపుకొని పోతూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. దేవనూర్ గ్రామం లో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తున్నారు .అదేవిధంగా నిరుపేద కుటుంబాల్లో మృతి చెందిన వారికి ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎంతో కష్టపడి మాతృ మూర్తి రేణుక దేవి కిషన్ రావు ను భారీ మెజా ర్టీతో గెలిపించుకున్నారు. దీంతో 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ కంచుకోటలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు. గ్రామంలో యువ నాయకుడు కిరణ్ కుమార్‌కు యువత ప్రశంసల కురిపిస్తున్నారు.

## అలియాబాద్ పురపాలక సంఘం వార్డుల జాబితను విడుదల చేసిన కమిషనర్ చంద్ర శేఖర్



**శామీర్ పేట్, జనవరి 1(జనంసాక్షి):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశా ల ప్రకారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం రోజు అలియాబాద్ పురపాలక సంఘం 20 వార్డుల డ్రాఫ్ట ఓటరు జాబితాను కమిషనర్ చంద్ర శేఖర్ విడుదల చేశారు. ఈ జాబితా మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డు నందు పెట్టారు. జాబితాను జిల్లా కలెక్టర్ మేడ్చల్ మల్కాజగిరి ,కీసర ఆర్.డి.ఓ కార్యాలయం, శామీర్ పేట్ తహసీల్దార్ కార్యాలయంనందు నోటీసు బోర్డు లందు కూడా అందుబాటులో ఉంచి నట్లు పేర్కొన్నారు.ఇట్టి జాబితాపై మున్సిపల్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ నెల 5న సోమవారం ఉదయం 11 గంటలకు అలియాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ చంద్రశేఖర్,ఆర్.ఓ వేణు గోపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.